# ముగిసిన క్యాన్సర్ సదస్సు

**చెన్నై, న్యూస్‌టుడే:** ఇండో- బ్రిటిష్ హెల్త్ ఇనిషియేటివ్ (ఐబీహెచ్ఐ) క్యాన్సర్ వ్యాధికి సంబంధించి ఏర్పాటు చేసిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శనివారం రాత్రి ముగిసింది. ఈ సదస్సులో చెన్నైలోని బ్రిటిష్ దౌత్య కార్యాలయ డిప్యూటీ కమిషనర్ మైక్ నిథావ్రియానాకిస్, ఐబీహెచ్ఐ వ్యవస్థాపకులు, కార్యదర్శి, మియాట్ ఆసుపత్రి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పృథ్వీ మోహన్‌దాస్, లండన్ వైద్య విశ్వవిద్యాలయానికి చెందిన క్యాన్సర్ వైద్య నిపుణులు లార్డ్ కక్కర్, ప్రొఫెసర్ అర్నీపురుషోత్తం, టాటా మెమోరియల్ (ముంబై) సంచాలకులు డాక్టర్ రాజేందర్ బద్వే తదితరులు పాల్గొన్నారు. అందుబాటులోకొచ్చిన అంతర్జాతీయ వైద్య చికిత్సలను కార్యరూపంలో పెట్టే విధి విధానాలపై ఇందులో చర్చించారు. పీజీ యువ వైద్యులను నిపుణులుగా తీర్చిదిద్దడం ఈ సదస్సు ప్రధానాశయమని డాక్టర్ పృథ్వీమోహన్‌దాస్ పేర్కొన్నారు. ఆగస్టులో క్యాన్సర్ వ్యాధికి సంబంధించి



ప్రదర్శన ప్రారంభోత్సవంలో మైక్‌నిథావ్రియానాకిస్, డాక్టర్ పృథ్వీమోహన్‌దాస్ తదితరులు

'కేర్‌వాక్' పేరిట నిర్వహించిన అవగాహన ర్యాలీలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నప్పటి ఛాయాచిత్రాలతోపాటు పలు వైద్యపరికరాలు, మందులకు సంబంధించి బ్రిటన్‌కు చెందిన పలు సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సదస్సులో ప్రదర్శించారు.